ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పేజీలు : 5 సంపుటి : 01 - సంచిక 159 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ బుధవారం 11- 9 - 2024 వెల - 2
Digital Edition

వరద బాధితులకు అండగా నిలిచిన సర్వేపల్లి కంపెనీలు

సీఎం నిధికి 2.97 కోట్ల విలువైన చెక్కులు సీఎంకు అందజేసిన కంపెనీలు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అభినందించిన సీఎం


ICICI Bank
Date 10092024
DDMMYYYY
Pay Chief Minister's Relief Fund, Government of Andhra Pradesh OR BEARER
Rupees Fifty Lakh Only
₹ 50,00,000
A/C NO. 661505602206
SEIL
For SEIL Energy India Limited
(Formerly Sembcorp Energy India Limited)

విజయవాడ (రిపబ్లిక్ న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.2 కోట్లు చెక్ అందించిన జెమిన్ ఎడిబుల్ ఆయిల్ కంపెనీరూ.50 లక్షలు అందజేసిన సెంబ్ కార్ప్(ఎస్ఈఐఎల్ ఎనర్జీ)

అన్ని కంపెనీలు కలిపి సీఎం రిలీఫ్ ఫండ్ కు మరో రూ.47 లక్షలు అందజేశారు మంగళవారం నాడు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడును కలిసి మొత్తం రూ.2.97 కోట్ల విలువైన చెక్కులు అందజేసిన ఆయా కంపెనీల ప్రతినిధులు

2లో

తెలంగాణలో ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తాం

హైదరాబాద్: (రిపబ్లిక్ న్యూస్): తెలంగాణలో చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కోఠిలోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ఐలమ్మ కుటుంబ సభ్యులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని తమ ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. తెలంగాణలో ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. దొరల చేతుల్లో ఉన్న వేలాది ఎకరాలను పేదలకు చేరాలని ఐలమ్మ పోరాటం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బుడమేరు వరదల్లో విజయవాడలో సర్వం కోల్పోయిన వారి పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. వారిని త్వరగా సాధారణ పరిస్థితికి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పాడైన ఎలక్ట్రిక్ వస్తువులను అర్బన్ కంపెనీ యాప్ సహకారంతో ఇంటివద్దనే మరమత్తులు జరిపించే ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం

తొమ్మిది రోజులుగా వరద ప్రయత్నించాలనే విషయం తెలీని పరిస్థితి. వరదల నుంచి బయటపడుతున్న ప్రజల ముందున్న పెద్ద సమస్యలివి.

ప్రభుత్వం ప్రజల ఈ తక్షణ సమస్యలపై దృష్టి సారించింది. ప్రజలు మరింత ఇబ్బంది పడకుండా.. ఇళ్ల దగ్గరే అవసమైన సహాయం అందించే ప్రయత్నాలు మొదలు పెట్టింది. సోమవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరదల్లో ఇబ్బందులు పడ్డ ప్రతి ఒక్కరికీ సహాయం అందుతుందని చెప్పారు. పాడైన

వరద బాధితులకు సత్వర సేవల ఏర్పాట్లు

నీళ్లలో ఉన్న విజయవాడ ప్రజలు ఇప్పుడిప్పుడే ఊపిరి తీసుకుంటున్నారు. వరద క్రమేపీ తగ్గుముఖం పట్టడంతో సాధారణ జీవితం వైపు ప్రయాణం మొదలు పెడుతున్నారు. వరద ప్రాంతాల్లో ప్రజల పరిస్థితి చాలా దుర్భరంగా ఉంది. ఇళ్లలో నీళ్లు చేరి అన్ని వస్తువులు పాడైపోయాయి. మరోవైపు వాహనాలు పూర్తిగా దెబ్బతిని స్టార్ట్ కాక నిరుపయోగంగా మారిపోయాయి. అందరికీ, అన్ని వస్తువులకూ ఇన్సూరెన్స్ ఉండదు. పాడయినా వస్తువులను రిపేరు చేయించుకోవాలన్నా వేల ఖర్చు. అంతేకాకుండా, ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం ఎలా

వస్తువులను వారి ఇంటి వద్దే మెకానిక్ వచ్చి రిపేర్ చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజలను చంపాలని జగన్ కుట్ర..

జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి 50 మందిని చంపేశారని లోకేష్ సంచలన ఆరోపణలు చేశారు. ఇనుప పడవలతో ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టి దానిని కూల్చాలని కుట్రపన్నాడన్నారు. తద్వారా అనేక గ్రామాలు నామ రూపాలు లేకుండా చేయాలని చూశారని ఆరోపించారు.

మాజీ సీఎం జగన్ పై విమర్శల దాడికి దిగారు మంత్రి లోకేష్. అధికారం అండగా సైకో జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి 50 మందిని చంపేసి, 5 ఊర్లు నామరూపాలు లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఇదే ప్లాన్ ప్రకారం ఇనుప పడవలతో ప్రకాశం బ్యారేజి ఢీకొని కూల్చేసి, విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాలు నామ రూపాలు లేకుండా చేయాలని చూశారని అన్నారు.

జగన్ చేసిన జాతి ద్రోహం ఫలితమే బెజవాడ

2లో

అమరావతి:(రిపబ్లిక్ న్యూస్): ప్రజలపై విద్వేషంతో మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసిన జాతి ద్రోహం ఫలితమే బెజవాడ ముంపునకు కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. వరదలపై 10రోజుల పాటు అహర్నిశలూ శ్రమించి ఓ పెద్ద యుద్ధమే చూశానని అన్నారు. ఓ దుర్మార్గుడు నిర్లక్ష్యం ఎంతమంది పాలిట శాపమో బుడమేరు ఉగ్రరూపమే ఓ పాఠమని ఆరోపించారు. బుడమేరులో ఈరోజు(మంగళవారం) సీఎం చంద్రబాబు సందర్శించారు.

వైసీపీ ప్రభుత్వం గండ్లు పూడ్చలేదు..

బాధితులను కలిసి వారికి అందుతున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బుడమేరుకు విజయవాడ నగరం వైపు పడిన 3 గండ్లను వైసీపీ ప్రభుత్వం ఎందుకు పూడ్చలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. బుడమేరు దాల్చిన ఉగ్రరూపంతో ఈ నీరు విజయవాడ నగరాన్ని ముంచెత్తటంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పులివాగు కూడా వచ్చి ఇక్కడే కలిసిందని తెలిపారు. ఆర్మీ కూడా చేతులెత్తేసే పరిస్థితుల్లో మంత్రి రామానాయుడు నేతృత్వంలోని బృందం అహర్నిశలు పనిచేసి బుడమేరు గండ్లు పూడ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు.

బుడమేరుపై అక్రమ కట్టడాలు.. మరో మంత్రి నారా లోకేష్ వివిధ శాఖలను సమన్వయం చేస్తూ తెరవెనుక ఎంతో కృషి చేశారని అభినందించారు. బుడమేరుపై అక్రమ కట్టడాలు కట్టి రిజిస్ట్రేషన్‌లు చేసుకోవడంతో నీరు దిగువకు పారని పరిస్థితి తలెత్తిందని విమర్శలు చేశారు. ఓ దుర్మార్గుడి పాలనలో చేసిన తప్పుడు పనులతో ఇంతమంది ప్రజలు ఇబ్బంది పడ్డారని విమర్శలు చేశారు. జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవస్థలను గాడిలో పెట్టడానికే 2 నుంచి 3రోజుల సమయ పట్టిందని అన్నారు. ఎన్నో కష్టాలు నష్టాలు ఓర్చి గండ్లు పూడ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

ప్రకాశం బ్యారేజీపై కుట్రలు..

బోట్ల వెలికితీతకు విశాఖ నుంచి ప్రత్యేక బృందాలు: మంత్రి

అమరావతి:(రిపబ్లిక్ న్యూస్):

భారీ వరదల సమయంలో ప్రకాశం బ్యారేజీకి కొట్టుకువచ్చిన బోట్లు కౌంటర్ వెయిట్స్‌ను కాకుండా కట్టడాలను తాకి ఉంటే 3 జిల్లాలు బంగాళాఖాతంలో కలిసిపోయేవని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. భారీ వరద సమయంలోనూ రూ.1.50కోట్ల విలువైన బోట్లకు లంగరు వేయలేదంటూ ఉద్దేశ పూర్వకంగానే కుట్ర చేసినట్లు అర్థం అవుతోందని మంత్రి ఆరోపించారు. విచారణ అనంతరం బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని మంత్రి హెచ్చరించారు.

2లో

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్తో భేటీ

అమరావతి బ్యూరో సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో సుమారు 20 నిముషాలు భేటీ అయిన ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర అధికారులు

విజయవాడ సహా... రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వరదల వల్ల సంభవించిన నష్టం పై కేంద్ర మంత్రికి వివరాలు అందించిన కేశవ్‌సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక నివేదిక కాపీని నిర్మలా సీతారామన్ కి అందించిన కేశవ్.

కేంద్ర మంత్రి తో భేటీకి ముందు... కేశవ్, రాష్ట్ర అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన చంద్రబాబు

5 లో

వరద బాధితులకు అండగా నిలిచిన సర్వేపల్లి కంపెనీలు

ప్రజల బాధలు, సీఎం చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టం చూసి చలించి ముందుకొచ్చిసాయమందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

వరదలతో రాష్ట్రంలో భారీ నష్టం సంభవించింది...అన్ని వర్గాల ప్రజలు బాధితులుగా మిగిలారు ఇలాంటి సందర్భంలో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం శుభపరిణామన్నారు.

జెమిని ఎడిబుల్ ఆయిల్ కంపెనీ రూ.2 కోట్లు, సెంబ్ కార్ప్(ఎస్ఈఐఎల్ ఎనర్జీ) కంపెనీ రూ.50 లక్షలు, మిగిలిన పామాయిల్ కంపెనీలన్నీకలిపి మరో రూ.47 లక్షలు అందించారు

అన్ని కంపెనీల ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాను

ఇలాంటి విపత్తు గతంలో ఎప్పుడూసంభవించలేదు..రూ.6800 కోట్లకు పైగా నష్టం సంభవించిందికేంద్ర ప్రభుత్వం కూడా ఉదారంగా నిధులిచ్చి ఆదుకుంటుందని ఆశిస్తున్నాం

దేశ నలుమూలల నుంచి దాతలు ముందుకొచ్చి బాధితులకు అండగా నిలవాలి

గన్నవరం విమానాశ్రయంలో దిగేసమయంలో ఏరియల్ వ్యూలో చూసినప్పుడు వరద మిగిల్చిన నష్టం చాలా బాధ కలిగించదని ఆవేదన వ్యక్తం చేసిన జెమిని ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి

సీఎం చంద్రబాబు నాయుడి పిలుపు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరిక మేరకు మాకు చేతనైన సాయం చేస్తున్నాం..ఈ విపత్కర పరిస్థితుల్లో ఎంత సాయం చేసినా తక్కువేనన్న చంద్రశేఖర్ రెడ్డి అన్నారు సీఎం సహాయ నిధికి వరద బాధితులు ఆదుకునేందుకు సాయం చేసిన వారందరినీ సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.

వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఎం.పి బస్తిపాటి నాగరాజు

రూ.10 లక్షల చెక్కును సీ.ఎం చంద్రబాబు కు అందజేసిన ఎం.పి

కర్నూలు నంది పత్రిక.. విజయవాడలో ని వరద బాధితులకు తన వంతు సహాయం చేయడానికి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ముందుకు వచ్చారు.. విజయవాడ కలెక్టరేట్ లో సీ.ఎం చంద్రబాబు ను స్వయంగా కలిసిన ఆయన, వరద బాధితుల సహాయార్థం రూ.10 లక్షల చెక్కును అందజేశారు..ఈ సందర్భంగా వరద బాధితులకు అండగా నిలిచిన ఎం.పి నాగరాజు ను సీ.ఎం. అభినందించారు..వరద బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తోచిన సహాయాన్ని అందించాలని ఎం.పి నాగరాజు కోరారు..

జగన్ చేసిన జాతి ద్రోహం ఫలితమే బెజవాడ

అయినా కొన్ని లీకేజీలు ఉండటంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధి లేకుండా బోట్లు వదిలి ప్రకాశం బ్యారేజీకి ముప్పు తెచ్చే కుట్రలు పన్నారని ఆరోపించారు. 10రోజులు విశ్రాంతి తీసుకోకుండా రాత్రిపగలు పని చేసిన అధికార యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు, రాజకీయ ముసుగులో మాట్లాడుతున్న నేరస్తుల ముసుగు తొలగిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్ వార్నింగ్ ఇచ్చారు. నేరస్తులను నేరస్తులుగానే ప్రజలముందు నిలపెడతానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

వరద నష్టంపై అధ్యయనం..

నేర సామ్రాజ్యం విస్తరణకు రాజకీయ ముసుగు తొడిగితే ఊరుకునేది లేదని మందలించారు. వరదలపై యుద్ధంలో గెలిచినా, జరిగిన నష్టాన్ని మాత్రం పూడ్చలేకపోయామని వాపోయారు. సూర్యాస్తమయం అయ్యాక యుద్ధం చేయకూడదనే నియమాలుంటాయి కానీ వరదలపై యుద్ధంలో ఆ అవకాశం కూడా లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

రేపు ఉత్తరాంధ్రలో పర్యటిస్తా..

అంతిమంగా ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసి, అంతా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వాహనాల స్పేర్ పార్ట్స్ కూడా వందశాతం సబ్సిడీ ఇచ్చేలా కంపెనీలతో మాట్లాడానని వివరించారు. రేపు ఉత్తరాంధ్రలో పర్యటిస్తానని తెలిపారు. అధికవర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిస్తానని సీఎం చంద్రబాబు చెప్పారు. విశాఖపట్నం, ఏలేరు ప్రాజెక్టు ప్రాంతాల్లో తిరిగి ఎల్లుండి నందివాడ, కొల్లేరుల్లో తిరిగి బాధితులను పరామర్శిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

బోట్ల వెలికితీతకు విశాఖ నుంచి ప్రత్యేక బృందాలు: మంత్రి

బోట్ల వెలికితీసేందుకు అధికారులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం కనిపించడం లేదని మంత్రి నిమ్మల తెలిపారు. మూడు పడవలకూ కలిపి ఒకటే లింక్ ఉండటంతో వెలికి తీయడంలో సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఒక్కో దాన్ని బరువు 40టన్నులు ఉందని, మూడింటి బరువు 120టన్నుల వరకూ ఉంటుందని మంత్రి చెప్పారు. భారీగా బరువు ఉండడంతో పెద్దపెద్ద క్రేన్ల సహాయంతో బయటకు తీసేందుకు ప్రయత్నించినా కుదరడం లేదని చెప్పుకొచ్చారు. పడవల నిండా ఇసుక ఉండడం.. ఒక దానితో మరొకటి ముడి పడి ఉండడంతో అవి అంగులం కూడా కదలడం లేదని పేర్కొన్నారు.

బ్యారేజ్, ప్రజల భద్రత దృష్ట్యా బోట్లను బయటకు తీసేందుకు విశాఖ నుంచి ప్రత్యేక టీమ్‌లు బుధవారం వస్తున్నట్లు మంత్రి నిమ్మల తెలిపారు. ప్రత్యేక బృందాలు నీటిలోకి దిగి పడవలను భారీ కట్టర్ల సహాయంతో ముక్కలుగా కోస్తారని తెలిపారు. అనంతరం అప్పటి పరిస్థితిని బట్టి వాటిని క్రేన్ల సహాయంతో పైకి తీసుకురావడమా లేక గేట్ల గుండా కిందకు విడిచిపెట్టడమా అనేది నిర్ణయిస్తామని నిమ్మల తెలిపారు. బుధవారం సాయంత్రాని కల్లా తొలగింపు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రకాశం బ్యారేజ్ మీద రాకపోకలకు ఇబ్బంది లేకుండా త్వరగా పనులు చేయాలని మంత్రి నారా లోకేశ్ సైతం సూచించినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

జిల్లాలవారీ వర్గీకరణ సరైన నిర్ణయం!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల్లోని మొత్తం 59 ఉపకులాలకు భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన 15శాతం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన జిల్లాల వారీగా వర్గీకరణ చేయడమే సరైనది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారన్న ఖ్యాతి ఉన్నది. ఈ సామాజిక సంస్కరణ కోణంలోనే ఎస్సీల్లోని అసమానతలను తొలగించాలంటే ఎస్సీ రిజర్వేషన్లను జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేయడమే మార్గమని చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ముప్పై ఏళ్ళ పాటు చేసిన ఎన్నో పోరాటాల తర్వాత, భారత ప్రధాని మోదీ హామీతో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ సుప్రీంకోర్టులో వేగంగా ముందుకు కదిలింది. ఇదే సమయంలో మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి మేరకు తెలుగుదేశం పార్టీ అధినేతగా మాజీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అందువల్లనే మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాదిగలు 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో వాడవాడలా ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించారు. ఎన్డీఏ గెలుపే మాదిగల గెలుపుని నినదించారు. ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అఖండ మెజారిటీతో విజయం సాధించింది. మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి స్థాయిలో పునరుద్ఘాటించారు. ఎట్టకేలకు 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడ్ ఆధ్వర్యంలోని ఏడుగురు సభ్యులు గల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని ఒక చారిత్రాత్మక తీర్పును వెల్లడించింది.

ఈ తీర్పు వెలువడిన నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లా శ్రీశైలంలో ఏర్పాటు చేయబడిన సభలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, జిల్లాల వారీగా వర్గీకరణ చేసి ఎస్సీలోని అన్ని ఉపకులాలకు సమన్యాయం చేస్తామని, గతంలోనే ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీ ఉపకులాలకు సామాజిక న్యాయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అంటూ సుప్రీంకోర్టు తీర్పుపై సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత జరిగిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో కూడా ఎస్సీ వర్గీకరణ చేస్తామని తీర్మానం చేశారు. ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమరావతిలో జరిగిన సభలో కూడా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. అయితే జిల్లాల యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడంతో అనంతపురం జిల్లా మాదిగలు సంబరపడిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మాదిగలు అత్యధికంగా జనాభా కలిగిన జిల్లా అనంతపురం జిల్లా. అందువల్ల ఈ జిల్లాలో పేదరికం, వెనుకబాటుతనం, నిరుద్యోగిత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలో మాదిగలకు దాదాపు 12 శాతం రిజర్వేషన్లు రావడానికి అవకాశం ఉందని, మా బతుకులు బాగుపడిపోతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీల జనాభా 16శాతం. అందులో మాలలు 7.5శాతం, మాదిగలు 6.5శాతం, రెల్లి, ఇతర ఉపకులాలు 2శాతం జనాభా కలిగి ఉన్నాయి. ఇందులో వర్గీకరణ కోరుతున్న కులాల జనాభా 9.5శాతం, వర్గీకరణను వ్యతిరేకిస్తున్న మాలల జనాభా 8.5శాతం మాత్రమే, అంతిమంగా ఎస్సీ వర్గీకరణ కోరుకుంటున్న కులాల జనాభానే 1 శాతం ఎక్కువ ఉంది.

తెలుగుదేశం పార్టీ ఆది నుండి మాదిగ సమాజానికి అండగా నిలుస్తూనే ఉంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాదిగ సామాజికవర్గానికి చెందిన మహేంద్రనాథ్‌ను ఆర్థికశాఖ మంత్రిగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. అదేవిధంగా ఇదే తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం రాష్ట్ర హోం మంత్రిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వంగలపూడి అనిత పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రత్యేకంగా ఎస్సీల విద్యాభివృద్ధి కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, అంబేద్కర్ విదేశీ విద్యా పథకం లాంటి 27 పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. మాదిగల అభ్యున్నతి పట్ల తెలుగుదేశం పార్టీకి సానుకూల దృక్పథం ఉండడం వల్లనే ఈనాడు సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానిస్తూ విద్య, ఉద్యోగ రంగాల్లో వర్గీకరణ చేయడానికి ముందుకు వచ్చింది. ఈ మేరకు జిల్లాల యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేస్తామన్న చంద్రబాబునాయుడు నిర్ణయాన్ని మాదిగ, ఉపకులాలు వేనోళ్ల కొనియాడుతున్నాయి.

వర్షం నష్ట నివేదిక అందజేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం కలెక్టరేట్, సెప్టెంబరు 10: భారీ వర్షాల వలన జిల్లాలో కలిగిన నష్టాల వివరాలను బుధవారం నాటికి అందజేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్, డ్వామా, గృహ నిర్మాణశాఖ, వైద్యారోగ్యశాఖ, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. 'విపత్తులు వచ్చినప్పుడు కాకుండా కంట్రోల్ రూమ్‌కు ఒక శాశ్వత ఫోన్ నెంబర్‌ను కేటాయించాలి. చెరువులు, డ్యాంల నుంచి నీరు ఓవర్‌ఫ్లో అయితే ఇరిగేషన్ ఏఈ, వీఆర్వో, పోలీసులకు సమాచారం అందించి రోడ్డు బ్లాక్ చేయాలి. పునరావాస కేంద్రాలు, పాఠశాలలకు సంబంధించి నష్టం జరిగితే తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాల'ని ఆదేశించారు. 'ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి.. తాగునీటి పరీక్షలు నిర్వహించాలి. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. ఉపాధిహామీ పనులు కొనసాగించాలి. శ్రీకాకుళంలో హౌసింగ్ ప్రోగ్రెస్ తక్కువగా ఉంది. గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి. మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. పాఠశాలలు, కార్యాలయాల్లో శుక్రవారం డ్రైడేను పాటించాలి' అని సూచించారు. వివిధ శాఖల లక్ష్యాలు, ప్రగతిని సీపీఓ లక్ష్మీ ప్రసన్న కలెక్టర్‌కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో ఎం.అప్పారావు, డ్వామా పీడీ చిట్టిరాజు, డీఎంహెచ్‌వో బి.మీనాక్షి, జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ, మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

రాష్ట్ర పండగగా కొత్తమ్మతల్లి జాతర

-రూ.కోటి మంజూరు చేసిన ప్రభుత్వం

కోటబొమ్మాళి/టెక్కలి: కొత్తమ్మతల్లి జాతరను రాష్ట్ర పండగగా నిర్వహించేందుకు దేవదాయశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ఉత్సవాల నిర్వహణకు కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్సవాలు అక్టోబరు 1 నుంచి 3 వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గడ్, జార?ండ్ వంటి రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకోనున్నారు.

హర్షాతిరేకాలుజి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కొత్తమ్మతల్లి ఉత్సవాన్ని రాష్ట్ర పండగగా నిర్వహిస్తామని ఎన్నికల సమయంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను ఆయన నిలబెట్టుకోవడంతో హర్షా తిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ కొత్తమ్మతల్లి ఉత్సవాలు నామమాత్రంగా జరిగాయి. వైసీపీ నాయకులు వర్గాలుగా విడిపోయి దేవాదాయశాఖ అధికారులు, సిబ్బందిపై దాడులు చేసిన సంఘటనలు సైతం చోటుచేసుకున్నాయి. అయి తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఉత్సవాల నిర్వహణకు కోటి రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో అమ్మవారి ఆల యానికి రంగులు, బారికేడ్లు, గేట్లు, ఇతర మౌలిక సదుపాయా లు కల్పన, విద్యుద్దీకరణ, మూడురోజుల పాటు సాంస్కృతిక కార్యక్ర మాలు, అన్నదానాలు, పగటివేషాలు, వివిధ రకాల ఆటల పోటీలు వంటివి నిర్వహించేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు.

వరద బాధితులకు 'తిరుమల' రూ.50 లక్షల విరాళం

వరద బాధితుల కోసం డిప్యూటీ సీఎం పవన్‌కు సురుచి ఫుడ్స్ అధినేత మల్లిబాబు రూ.20 లక్షల చెక్కును అందజేస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 10: విజయవాడ వరద బాధితుల సహాయార్థం రాజమహేంద్రవరం తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు రూ.50 లక్షల విరాళం అందించారు. మంగళవారం విజయవాడలో సీఎం చంద్రబాబును కలిసి చెక్‌ను అందించారు. అలాగే బాధితులకు తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు 25 వేల ఆహార పొట్లాలు, వాటర్ ప్యాకెట్లు పంపించామని తిరుమలరావు తెలిపారు. ఆయనను చంద్రబాబు అభినందించారు.

వరద బాధితులకు 'సురుచి'
రూ.20 లక్షల విరాళం

మండపేట, సెప్టెంబరు 10: విజయవాడ వరద బాధితుల కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం తాపే శ్వరం సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లికార్జునరావు (మల్లిబాబు) రూ.20 లక్షల చెక్కును ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్‌కు మంగళవారం అందజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న తమ ఏడు స్వీట్‌స్టాల్స్ ద్వారా ఆదివారం అమ్మకాల ద్వారా వచ్చిన రూ16.90 లక్షలు, సంస్థ సిబ్బంది 600 మంది ఒక రోజు వేతనం రూ.2.36 లక్షలతోపాటు తాను కొంత కలిపి మొత్తం రూ.20 లక్షల చెక్కును సీఎం సహాయనిధికి అందించినట్టు మల్లిబాబు పవన్‌కు వివ రించారు. తాపేశ్వరం సురుచి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమా లను మల్లిబాబు పవన్‌కు వివరించారు. దీంతో పవన్ ఆయనను అభి నందించారు. కేరళ తుపాను బాధితులకు అందించిన సాయం గురిం చి మల్లిబాబు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మల్లిబాబు సత్కరించి, ఐదు కిలోల లడ్డూను పవన్‌కు బహూకరించారు. ఆయన వెంట సురుచి పీఆర్వో వర్మ ఉన్నారు.

జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు

విశాఖపట్నం, సెప్టెంబర్ 10: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు నాయుడును జైలులో పెట్టి ఏడాది పూర్తి అయిందని టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పులకు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వరద ప్రాంతాలలో జగన్ పర్యటిస్తూ ప్రజలకు అసత్య ప్రచారాలు ఇస్తున్నారని మండిపడ్డారు.

జగన్‌కు దేవుడు మంచి బుద్ధి ఇవ్వాలన్నారు. ఇవే వరదలు జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు వస్తే ఏరియల్ సర్వే చేసి మ..మ అనిపించేవారన్నారు. జగన్మోహన్ రెడ్డి విజయవాడలో రెండు ప్రాంతంలో పర్యటించి ఒక కోటి రూపాయలు విరాళం ఇచ్చి చేతులు దులుపుకున్నారని వ్యాఖ్యలు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను చూసి జగన్ బుద్ధి తెచ్చుకోవాలని హితవుపలికారు. ఉత్తరాంధ్రలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రజలు ఆశీస్సులు, సహకారాలు అందించాలని గండి బాబ్జీ కోరారు.

టీడీపీ అధికార ప్రతినిధి గొంప కృష్ణ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు జగన్మోహన్ రెడ్డి పతనానికి నాంది అయిందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును రాష్ట్ర ప్రజలతో పాటు సుమారు 70 దేశాలలో తెలుగువారు వ్యతిరేకించారన్నారు. జగన్మోహన్ రెడ్డి అక్రమాలను చూసిన ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా తగిన బుద్ధి చెప్పారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని గొంప కృష్ణ హితవుపలికారు.

పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

వర్షాలకు దెబ్బతిన్న నష్ట వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తాం

-జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి లు

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 10 . (రిపబ్లిక్ న్యూస్) :ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్లు, పశు సంపద, రోడ్లు, తదితర ఆస్తి నష్ట వివరాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర రోడ్డు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, తదితర ఆస్తుల నష్టాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల వల్ల 86 గ్రామాలలో పంటలు, ఇళ్లు, ఇతర ఆస్తులకు నష్టం జరిగిందని ఏ ఒక్క రైతు నష్టపోకుండా నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 9,958 హెక్టార్లలో 42 కోట్ల రూపాయలు విలువైన పంట నష్టం, 25 పూర్తిగా దెబ్బతిన్న కచ్చా గృహాలు, 230 పాక్షికంగా దెబ్బతిన్న గృహాలు దెబ్బతిన్నాయన్నారు. ఒక పాడి గేద, 45 గొర్రెలు మృత్యువాత పడటంతో పాటు కాటిల్ షెడ్ కూడ దెబ్బతిందన్నారు. అలాగే 206 కిలోమీటర్ల రహదారులు, 24 సీడి వర్క్స్, 142 విద్యుత్ స్తంభాలు , 33 స్కూళ్లలో కిచెన్ షెడ్లు దెబ్బతిన్నాయని మంత్రులు వివరించారు.దెబ్బతిన్న పంట పొలాలను సరిగా లెక్క వేయలేదని మీడియాలో వచ్చిన నేపథ్యంలో వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా లెక్క కట్టాలని మంత్రులు ఆదేశించారు. చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామంలోని మల్లారెడ్డి కుంటకు గండ్లు పడి వరద నీరు వస్తుందని శాశ్వత ప్రాతిపదికన డిపిఆర్ నివేదికల సిద్ధం చేసి పంపాలనీ ఇరిగేషన్ అధికారులు ఆదేశించారు. ఎస్ఆర్బిసి కాలనీకి వెళ్లే దారిలో కుందూ నదిపై 2017 నుంచి బ్రిడ్జి పెండింగ్లో ఉందని సంబంధిత కాంట్రాక్టర్ ను పిలిపించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు మంత్రులు ఆదేశించారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా ముందస్తు ఇండెంట్ పెట్టుకొని రైతులకు అవసరమయ్యే యూరియా డిఏపి ఎరువులను తెప్పించుకోవాలని మంత్రులు వ్యవసాయ అధికారులు ఆదేశించారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆగస్టు 31 నుండి కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలోని 22 మండలాలలోని 86 గ్రామాలలో పంట పొలాలు, ఇళ్లు, రోడ్లు దెబ్బతిన్నాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. ఇంకా దెబ్బతిన్న పంట పొలాలను లెక్కవేసేందుకు బుధవారం సాయంత్రం వరకు సమయం ఉందని పూర్తిస్థాయిలో లెక్క కట్టి నివేదికలు తయారు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి సోషల్ ఆడిట్ కూడా నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు 90% ఈ పంట నమోదు పూర్తయిందని 33 % పైగా పంటలు దెబ్బతింటే భీమా సదుపాయం కూడా వర్తిస్తుందన్నారు. 62 హెక్టార్లలో వాణిజ్య పంటలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు. జిల్లాలో 27,205 మట్టి మిద్దెలు ఉన్నాయని వర్షాలకు 276 గృహాలు దెబ్బతిన్నాయని మంత్రులకు వివరించారు. మల్లా రెడ్డి కుంట, గువ్వలకుంట చెరువులకు గండ్లు పడి పంట పొలాలకు నీరు వచ్చిందని తెలిపారు.శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దాపురం చెరువు పూర్తిగా నిండిందని ఏమాత్రం వర్షం వచ్చినా బండ్ దెబ్బతినే ప్రమాదం ఉందని ముందస్తు ప్రత్యామ్నాయ ప్రణాళికతో ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు నష్ట వివరాలను వివరించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవ గోడ పత్రికను మంత్రులు, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే నంద్యాల పట్టణానికి చెందిన పి.పావని వరద బాధితుల సహాయార్థం ఐదువేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ కు అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక
Public Grievance
Redressal System(PGRS)
నంద్యాల జిల్లా

Redressal System(PGRS)
నంద్యాల జిల్లా

జనసేన నాయకులతో కాళ్లు పట్టించుకున్న టీడీపీ నేత

బ్యానర్ చించినందుకు జనసేన నేతలను చితక బాదిన టీడీపీ నేతలు

మచిలీపట్నం పరాసుపేటలో ఘటన



మచిలీపట్నం సెప్టెంబర్10(రిపబ్లిక్ న్యూస్) పరాసుపేటలో వినాయకచవితి శుభాకాంక్షల పేరుతో బ్యానర్ ఏర్పాటు చేసిన కూటమి నేతలు తమ ఫోటోలు వేయకపోవడం పై జనసేన నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం రాత్రి వేళ బ్యానర్ ను జనసేన నేతలు యర్రంశెట్టి నాని ,శాయన శ్రీనివాసరావు చింపివేశారని టీడిపి నేతలు ఆరోపిస్తున్నారు. బ్యానర్ చించేసిన యర్రంశెట్టి నాని ఇంటి పై టీడీపీ నేతలు దాడి చేశారు.దాడిలో యర్రంశెట్టి నానికి గాయాలు అవ్వడంతో పాటుఇల్లంతా ధ్వంసం చేయడం జరిగింది. అనంతరం ఇరువర్గాల మధ్యపార్టీ పెద్దలు సెటిల్మెంట్ చేయడం జరిగింది. కానీ సెటిల్ మెంట్ చేసిన మరుసటి రోజు మరోసారి యర్రంశెట్టి నాని ఇంటి పై టీడీపీ నాయకులు శంఖుశ్రీను అనుచరులుదాడి చేసి అక్కడే ఉన్న శాయన శ్రీనిసరావును రక్తం కారేలా తీవ్రంగా కొట్టిన టీడీపీ నేతలు బ్యానర్ చించినందుకు కాళ్లు పట్టించుకుని క్షమాపణ చెప్పించుకున్నారు.అంతే కాకుండా వీడియోలు తీసి టీడిపి నాయకులు వైరల్ చేయడంతో ఒకరి పై ఒకరు చిలకలపూడి స్టేషన్ లో జనసేన , టీడీపీ నేతలు ఫిర్యాదు చేసుకున్నారు

అహోబిలంలో విషాదాంతంగా ముగిసిన బాలుని గల్లంతు..

ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 10, రిపబ్లిక్ న్యూస్ :: ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలంలోని తెలుగు గంగ ప్రధాన కాలువలో నిన్న జరిగిన వినాయక నిమజ్జనం సందర్భంగా లాలు భాష (13) అనే బాలుడు వీటిలో గల్లంతైన విషయం విధితమే. బాలుని ఆచూకీ కోసం ఆళ్లగడ్డ తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, రూరల్ ఎస్పై హరిప్రసాద్ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ల బృందం గత 18 గంటలుగా గాలింపు నిర్వహించగా మంగళవారం ఉదయం బాలుని శవం కంపచెట్ల వద్ద చిక్కుకొని లభ్యమయింది. బాలుని మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. స్థానికులు కూడా బాలుని శవాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు బాలును సవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి యేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులిచ్చిన పంచాయతీ సెక్రెటరీ, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సస్పెండ్.



నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 10, రిపబ్లిక్ న్యూస్. ::

బనగానపల్లె మండలం కుడా పరిధిలోని లేఔట్ల భవన నిర్మాణాలను నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు మంజూరు చేసిన పంచాయతీ సెక్రెటరీ, గ్రేడ్ -2 ఖలీల్ భాషను సస్పెండ్ చేస్తూ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ మైలవరపు కృష్ణ తేజ ఉత్తర్వులు జారీ చేశారు. సదరు భవన అనుమతులను సరిగా పర్యవేక్షించని ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఎ. శివరామయ్యను కూడా బాధ్యులను చేస్తూ సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు మంజూరు చేయడం వల్ల కుడా సంస్థకు 23.5 లక్షల నష్టం వాటిల్లినట్లు సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలి

-సిఐటియు రాస్తారోకో

విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడపాలి
CITU - పట్టణ కమిటీ, నంద్యాల.

నంద్యాల , సెప్టెంబర్ 10 . (రిపబ్లిక్ న్యూస్) :నంద్యాల పట్టణంలోని కోవెలకుంట్ల- నూనెపల్లి జంక్షన్ లో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ లిక్కర్లను ఆపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేయిల్ సంస్థకు ఇచ్చి పూర్తి సామర్థ్యంతో నడిపేలా చర్యలు చేపట్టాలని కోరుతూ రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు జిల్లా సహాయ కార్యదర్శి వెన్న బాల వెంకట్ లతోపాటు సిఐటియు నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు పట్టణ కార్యదర్శి కె మహమ్మద్ గౌస్ జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ పైన రోజుకో మాట మాట్లాడడం సరైనది కాదని విశాఖ స్టీల్ ప్లాంటును అభివృద్ధి దిశగా నడిపేందుకు చర్యలు చేపట్టాలని సేల్ సంస్థకు ఇచ్చి పూర్తి సామర్థ్యంతో నడిపితే స్టీల్ ప్లాంట్ మరింత అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రకు మణిహారం లాంటిదని అటువంటి సంస్థను నిర్వీర్యం చేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని, గత సంవత్సరం ఆరు నెలలకు పైగా స్టీల్ ప్లాంట్ లో కార్మికులు దీక్షలు చేయడం జరుగుతుందని కార్మికుల చేస్తున్న దీక్షలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని అన్నారు. విశాఖ స్టిల్ ప్లాంట్ ఏర్పడటంలో 32 మంది కార్మికులు, నాయకులు బలయ్యారని ఎంతోమంది వామపక్ష పార్టీల ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి పోరాడటంతో రాష్ట్రంలో ఏర్పాటైన స్టీల్ ప్లాంట్ ను బిజెపి ప్రభుత్వం ప్రవేట్పరం చేస్తే సహించేది లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం

దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు రానున్న కాలంలో స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై రాష్ట్రవ్యాప్త ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని స్టిల్ ప్లాంట్ పరిరక్షణ కోసం రాష్ట్రంలోని ప్రజలంతా సిఐటియు చేసే పోరాటాలకు ఐక్యంగా కలిసి రావాలని అన్నారు.

It's okay not to be okay.
Take a minute and
Reach out

WORLD SUICIDE PREVENTION DAY
Reach out
Suicide
Padmavati Nagar Rd,

WORLD SUICIDE PREVENTION DAY
G S R Hospital
LIONS

నంద్యాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ ర్యాలీ

-ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదు: ఫయాజ్‌లి

-సమస్యలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలి: డాక్టర్ రవి కృష్ణ.

-ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత: డాక్టర్ ఆరిఫా బాను

నంద్యాల సెప్టెంబర్ 10 .(రిపబ్లిక్ న్యూస్) :మంగళ వారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకుని,నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో,జి.ఎస్.ఆర్. ఆసుపత్రి ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఆరిఫా బాను, డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జి. ఎస్.ఆర్. ఆసుపత్రి నుండి పద్మావతి నగర్ ఆర్చ్ వరకు ర్యాలీ నిర్వహించారు.నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు ఫయాజ్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీ ప్రారంభం ముందు జిఎస్ఆర్ ఆస్పత్రి ఆవరణలో డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ సభలో ఫయాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని,సమస్యలను దీటుగా ఎదుర్కొని జీవించడమే మనిషి కర్తవ్యం అని అన్నారు.కార్యక్రమ నిర్వాహకురాలు, ప్రముఖ మానసిక వ్యాధి నిపుణురాలు డాక్టర్ ఆరిఫా బాను మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ముఖ్యంగా విద్యార్థులలో, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించి సమస్యలను ఎదుర్కొనే మనస్తత్వాన్ని పెంపొందించడం అవసరమన్నారు. ఎవరైనా సమస్యలలో ఉన్నప్పుడు కుటుంబ సభ్యులు,స్నేహితుల సహకారం ఆత్మహత్యల నివారణలో కీలక పాత్ర వహిస్తుందన్నారు. . డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు పలు నగరాలు,పట్టణాలలో ఆత్మహత్యల నివారణ ర్యాలీలు ఐఎంఏ తరపున నిర్వహిస్తున్నారని తెలిపారు. నంద్యాల ఐఎంఏ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ అంశాల పై ప్రజా ఆరోగ్య అవగాహన ర్యాలీలు, విద్యాసంస్థలలో, వివిధ ప్రాంతాలలో అవగాహన సదస్సులు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమాలలో జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ జఫరుల్లా,నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధ రాణి, డాక్టర్ పనీల్ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, ఆయుష్ యోగ కేంద్ర నిర్వాహకులు ఆనంద్ గురూజీ, జి.ఎస్.ఆర్.ఆస్పత్రి వైద్యులు మహమ్మద్ రఫీ,సునీల్ కుమార్ రెడ్డి, రాధిక, విజయ బ్లడ్ బ్యాంక్ రక్తదాన శిబిరాల నిర్వహకుడు సద్దాం,మహిళా వైద్య విభాగం ప్రతినిధులు నాగమణి, నర్మద, లక్ష్మీ సౌజన్య,అరుణ కుమారి,, లక్ష్మీ ప్రసన్న,మాధవి,లలిత, సీనియర్ వైద్యులు సహదేవుడు,రాజశేఖర్ ,హరినాథ రెడ్డి,రోటరీ మాజీ గవర్నర్ కందుకూరి శ్రీరామ్ మూర్తి,నంద్యాల రోటరీ క్లబ్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి,కార్యదర్శి బాలకృష్ణ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, గ్రీన్ సొసైటీ నిర్వాహకులు వెంకట్,క్రిస్టియన్ జేఏసీ నాయకులు జానయ్య, ముస్లిం జేఏసీ నాయకులు అబ్బైస్, మానవ హక్కుల స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఫయాజ్ , నజీర్, దాదా, ఆత్మీయ సంస్థ స్వాతి, వాసవి క్లబ్ బింగుమల్ల శ్యాంసుందర్, ఫ్రెండ్స్ ఫర్ సేవ ప్రదీప్ , అయ్యలూరు లైఫ్ లైన్ యూత్ సిద్దు, సాయి యువసేన రవితేజ, డిఎస్ హాజీ ట్రస్ట్ రసూల్, చదరంగం జిల్లా కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వేమ ఉపాధ్యాయుల రవికుమార్, పురపాలక పాఠశాల స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో అతిథులను వివిధ సంస్థల ప్రతినిధులను జి ఎస్ ఆర్ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ ఆరీఫా బాను, డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, డాక్టర్ రాధిక శాలువా జ్ఞాపికలతో సత్కరించి గౌరవించారు.

It's okay not to be okay.
Take a minute and
Reach out
Suicide
PREVENTION DAY

WORLD SUICIDE PREVENTION
G S R Hospital

సుప్రీం కోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్ నియామకం

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్):: ఆరుగురు సీనియర్ న్యాయవాదులు ను సుప్రీంకోర్టులో అదనపుసొలిసిటర్ జనరల్ లుగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. కేబినెట్ అపాయింట్మెంట్స్ కమిటీ వారి నియామకానికి ఆమోదం తెలిపింది. భారత సర్వోన్నత న్యాయస్థానంలో అదనపు సొలిసిటర్ జనరల్ లుగా ఎస్ ద్వారాకనాథ్, అర్చన పాథక్ దేవె, సత్యదర్శి సంజయ్, బ్రిజేందర్ చాహర్, రాఘవేంద్ర పీ శంకర్, రాజ్కుమార్ భాస్కర్ థాకరే నియమితులయ్యారు.

గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ గా వెంకట దాస్ బాధ్యతల స్వీకరణ

గిద్దలూరు సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్): నూతన మున్సిపల్ కమిషనర్ గా వెంకట దాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు వెంకట దాస్ నంద్యాల మున్సిపాలిటీలో అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహించారు శానిటరీ విభాగంలో పట్టణ పరిసర ప్రాంతాల పరిశుభ్రతలో తనదైన శైలిలో పనిచేసే నంద్యాల ప్రజల ఆదరణ చూరగొన్నారు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించి అనంతరం సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు

వరద బాధితులకు సరుకుల కిట్లు పంపిణి

విజయవాడ సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్):

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు విజయవాడ వరద ముంపు ప్రాంతాలలోని గొల్లపూడి ఇన్‌చార్జిగా నియమితులైన పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ,

పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ , మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ లతో కలిసి గొల్లపూడి ప్రాంతంలో వరద బాధితులకు ఏపీ ప్రభుత్వం సహాయార్థం కింద నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, సంబధిత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల వినాయక నిమజ్జన ఘాట్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

నంద్యాల క్రైమ్, సెప్టెంబర్ 10, (రిపబ్లిక్ న్యూస్): వినాయక నిమజ్జన ఘాట్ ను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మంగళవారం చెరువుకట్ట వద్ద గల వినాయక ఘాట్, కుందూనది పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా వినాయక విగ్రహాలు బయలుదేరి మొదటి శ్రీనివాస సెంటర్, బైరమల్ వీది, విక్టోరియా రీడింగ్ రూమ్, గాంధీ చౌక్, జామియా మస్జిద్, ఆత్మకూర్ బస్ స్టాండ్ మీదుగా వెళ్లే వినాయక విగ్రహాల ఊరేగింపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వినాయక నిమజ్జనం ఘాట్లోని చెరువు కట్ట దగ్గర వినాయక విగ్రహాలను ఎత్తే భారీ క్రేన్లను దానికి సంబందించిన డ్రైవర్లను, గజ ఈత గాళ్ళను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఇతర శాఖలకు అధికారులకు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం సుమారు నేడు (బుధవారం) జిల్లా వ్యాప్తంగా సుమారు 527 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారన్నారు. దానికి అనుగుణంగా జిల్లాలో ఉన్న నిమర్జన ప్రదేశాలలో పటిష్ట భద్రత చర్యలు తీసుకొని, తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సంతోష్, సీఐ ఏరిషా వలి, ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా, గణేష్ ఉత్సవ సమితి కమిటి సభ్యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

హజ్ యాత్ర -2025 కు దరఖాస్తు గడువు పెంపు

-ఈ నెల 23వ తేదీ వరకు ఆన్లైన్ దరఖాస్తు పొడిగింపు

ఏపీ మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి సెప్టెంబరు 10. (రిపబ్లిక్ న్యూస్) హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2025 కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు గడువు ను ను ఈనెల 23వ తేదీ వరకు పెంచినట్లు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ,న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు.హజ్ దరఖాస్తుల ఫారమ్‌లను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట ఆగస్టు 13వ తేదీ నుంచి ప్రారంభించి చివరి తేదీ సెప్టెంబర్ 9వ తేదీ వరకు నిర్ణయించిందని, ప్రస్తుతం గడువు పొడిగించినట్లు తెలిపారు.హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం కోసం కేంద్రహజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు .ప్రతి యాత్రికుడు తన మెషిన్ రీడబుల్ ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్‌పోర్ట్ వ్యాలిడిటీ హజ్ దరఖాస్తు ముగింపు తేదీకి ముందే జారీ చేయబడి ఉండాలని, 15-01-2026 వరకు చెల్లుబాటు అయ్యేలా ఉండాలని తెలిపారు.వయస్సు వయో పరిమితి లేదని,అయితే శిశువుల ప్రయాణం ఉచితం కాదని,పూర్తి విమాన ఛార్జీలో 10% వసూలు చేయబడుతుందని పేర్కొన్నారు.2 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న దరఖాస్తుదారుకు వయోజన యాత్రికుడుగా ఛార్జీ విధించబడుతుందన్నారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియాద్వారా హజ్‌కు అర్హత జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుందని తెలిపారు.మెహ్రమ్ లేకుండా కేటగిరీలో, 45 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల స్త్రీలు 4 లేదా అంతకంటే ఎక్కువ మంది మహిళల సమూహాలలో ప్రయాణించడానికి నిబంధనల ప్రకారం అనుమతించబడతారని తెలిపారు. హజ్-2025కు ఎంపికైన హజ్ యాత్రికులు మెడికల్ స్క్రీనింగ్ మరియు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుందన్నారు.అంతేకాకుండా, యాత్రికులు ఎంబార్కేషన్ పాయింట్‌కి ప్రాధాన్యతా క్రమంలో రెండు ప్రాధాన్యతలను ఇవ్వాలని మరియు యాత్రికుల బస వ్యవధి 40-45 రోజుల వరకు ఉండవచ్చునని తెలిపారు.హజ్ యాత్ర -2025లో ఒక యూనిట్ కు కనీసం ఒకరు,గరిష్టంగా ఐదుగురు పెద్దలు, ఇద్దరు శిశువులు ఉండవచ్చని తెలిపారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2024 నుండి ప్రత్యేక 'హజ్ సువిధ' యాప్‌ను ప్రారంభించిందని తెలిపారు.దరఖాస్తుల పరిశీలనను, యాత్రకు సంబంధించి ఇతర వివరాలను తెలియజేయడం,యాత్రకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల కల్పన విషయాలు తెలియపరిచేందుకు సులభతరం చేయడం కోసం భారతీయ హజ్ చేపట్టిన చర్యలతో యాత్రికులకు ఎక్కువ సౌలభ్యం,సౌకర్యాన్ని అందించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.సమాచార సాంకేతికతను ఉపయోగించాలనే లక్ష్యంతో ఆన్లైన్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.దరఖాస్తుదారులు హజ్ కమిటీ సైట్ లో ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించడానికి మరియు రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా సహాయాన్ని, వ్యక్తిగతంగా లేదా టోల్ ఫ్రీ నెం.1800-4257873, 0866- 2471786 లేదా మెయిల్ ద్వారా:పొందవచ్చునని తెలిపారు.రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, పొడిగించిన నిర్ణీత గడువు ప్రకారం ఈనెల 23వ తేదీ లోపు సమయానికి హజ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని మంత్రి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.ఏపీ నుంచి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే యాత్రికులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ,న్యాయశాఖ మంత్రి ఎన్ఎమ్ డి ఫరూక్ కోరారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ,కోటి అందిస్తా ఎమ్మెల్యే బుడ్డా,

పట్టణంలో విరాళాలు సేకరించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,

విజయవాడ వరద
బాధితుల సహాయార్థం
సిఎం రిలీఫ్ ఫండ్ కు విరాళ సేకరణ
శ్రీశైలం నియోజకవర్గం, నంద్యాల జిల్లా.

ఆత్మకూరు సెప్టెంబర్10 రిపబ్లిక్ న్యూస్,విజయవాడ వరద బాధితులకు శ్రీశైలం నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరి సహకారం శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామివార్ల ఆశీస్సులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయలు అందజేస్తానని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్,గౌడ్ సెంటర్లో వరద బాధితుల విరాళాలు సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించి వ్యాపార సముదాయాల వద్దకు స్వయంగా వెళ్లి విరాళాలు సేకరించారు, స్పందించిన వ్యాపారస్తులు ప్రజలు పోలీసులు నాయకులు చివరకు చెంచులు కూడా విరాళాలు అందించడంతో ఎమ్మెల్యే హర్ష వ్యక్తం చేస్తూ అభినందించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయలు అందించాలని ముఖ్యమంత్రి కోరడంతో అంతా పెద్ద మొత్తాన్ని ఎలా అందించాలో తెలియక సందిగ్ధంలో పడ్డానని అన్నారు, అయితే విరాళాలు సేకరణ చే పట్టడం వల్ల ప్రతి ఒక్కరూ ధనిక, పేద, భేదం లేకుండా,విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావడం చివరకు చెంచులు కూడా తమ వంతు సహాయాన్ని అందించడంతో నియోజకవర్గ ప్రజల సహాయ సహకారాలు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఆశీస్సులతో కోటి రూపాయలు అందిస్తానని ధైర్యం వచ్చిందని అన్నారు, విరాళాలకు వెళ్తే ఎంతో ఆప్యాయతగా పలకరిస్తూ తోచిన సహాయాన్ని అందించడం సంతోషకరమని అభినంద నీయమని అన్నారు, ఆపదలో కష్టాల్లో ఉన్న వారికి శ్రీశైలం నియోజకవర్గం

అండగా ఉంటుందని విషయాన్ని ప్రజలు నిరూపించారని ఆనందం వ్యక్తం చేశారు, చేయి చేయి కలిపి విజయవాడ బాధితులకు సాయం అందించిన ప్రతి ఒక్కరికి ఆ శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారు చల్లగా చూడాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, మైనార్టీ నాయకులు కలిముల్లా, నాగూర్ ఖాన్, అబ్దుల్లాపురం భాష, టిడిపి నాయకులు గోవిందరెడ్డి, రాజారెడ్డి, రామ్మూర్తి,మల్లికార్జున రెడ్డి, దినకర్, కోయ మున్న,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

-నంద్యాల జిల్లాను రోల్ మోడల్ కు తీసుకురావాలి

-నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి

Monitoring Committee Meeti

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 10 . రిపబ్లిక్ న్యూస్, :కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో దిశ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఎంపీపీలు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 25 శాఖలకు సంబంధించి 43 సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా వందల కోట్లు వెనక్కి వెళ్ళిపోవడం బాధాకరమన్నారు. కేంద్రం నుంచి విడుదలైన ప్రతి రూపాయిని సక్రమంగా సద్వినియోగం చేసుకొని జిల్లా ప్రజలకు మేలు చేసేలా అందరం కలిసికట్టుగా పనిచేసి నంద్యాల జిల్లాను రోల్ మోడల్ గా ఉంచేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు. విద్యాశాఖలో 700 కోట్ల రూపాయలు వినియోగించుకోకపోవడం వల్ల వెనక్కి వెళ్లిపోవడం బాధాకరమన్నారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన 60 శాతం వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకుని రైతులకు నష్టం లేకుండా లాభం చేకూరే విధంగా పనులు చేస్తూ రైతులను ప్రోత్సహించాలన్నారు. నందికొట్కూరులో సీడ్ హబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించి ప్రతిరోజు ఫిర్యాదులు వస్తున్నాయని... క్రయ విక్రయాలు జరిగినా రిజిస్ట్రేషన్ కావడం లేదని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేస్తున్నారు కానీ వాటికి శాశ్వత నీటి వనరులు కల్పించడం లేదన్నారు. ఉన్న వనరులను పటిష్టం చేయడంతో పాటు స్థానికంగా ఉన్న రిజర్వాయర్ల నుండి నీటి పైపులైన్లను ఏర్పాటు చేసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. నందికొట్కూరు, పాములపాడు, బనగానపల్లి, సంజామల తదితర మండలాలలో వైద్యులు అందుబాటులో ఉండటం లేదని... హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నిధులను సక్రమంగా వినియోగించుకొని రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. పరికరాలు ఉన్నచోట డాక్టర్లు అందుబాటులో లేకపోవడం, డాక్టరు ఉన్నచోట పరికరాలు లేకపోవడం తదితర లోపాలను సరి చేసుకొని సర్దుబాటు చేయాలని ఆమె వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అన్నిచోట్ల ఆసుపత్రులలోని బయో వేస్టేజ్ ని రోడ్ల పైన పారేయడం, కాలం చెల్లిన మందులను వినియోగించడం తదితర దృశ్యాలను తాను స్వయంగా గమనించానని సంబంధిత ఏజెన్సీలు నిర్ణీత సమయాలలో తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. నందికొట్కూరు బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కాలం చెల్లిన పదార్థాలతో వడ్డిస్తున్నారని అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఆమె జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. విద్యాశాఖకు మంజూరైన కేంద్ర నిధులు సకాలంలో వినియోగించుకోకపోవడం వల్ల తిరిగి వెనక్కి వెళుతున్నాయన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎక్కడా లేనివిధంగా నిధులు దుర్వినియోగం అవుతున్నాయని అనర్హులకు జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు చేయించడం సరికాదని డ్వామా పీడిని ఆదేశించారు. నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరికి వారు ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రకటించుకుంటున్నారని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. అనేక గ్రామాలలో స్మశానవాటికలు లేవని ఉపాధి హామీ పథకం కింద స్మశానవాటికల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ నిమిత్తం కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ కలెక్టర్ ను కోరారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల అమలును పటిష్టవంతంగా చేపట్టి నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 70 వేల హెక్టార్లలో రైతులు మోనోక్రాపింగ్ పంటలకే పరిమితమై 9 నెలల కాలం పంట పొలాలనునిరుపయోగంగా ఉంచుతున్నారని భూసార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని ఎలాంటి పంటలు వేసుకోవాలన్న అంశాలపై రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని రైతులకు భూసార ఆరోగ్య కార్డులు ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాలో 400 హెక్టార్ల ఆయిల్ ఫామ్ సాగుకు గాను 100 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగవుతున్నాయని, మిగిలిన 300 హెక్టార్లలో సాగుకు చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ ఏడిని ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు మంచి అవకాశాలు ఉన్నాయని ప్రతి హెక్టార్ కు 71 వేల రూపాయల సబ్సిడీ వస్తుందన్నారు. ప్రతి తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులు భద్రపరిచేందుకు రికార్డు రూములను ఆధునీకరించాలన్నారు. గోస్పాడు కేజీబీవీ పాఠశాలలో నీటి సౌకర్యం సరిగా లేదని ఎంపీపీ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేసి తీసుకురావాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలో 37 ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులకు నిచ్చెనలు లేవని జడ్పీ నిధులనుండి ఏర్పాటు చేయాలని కలెక్టర్ చైర్మన్ ను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి బయోమెట్రిక్ వేస్టేజ్ డీటెయిల్ రిపోర్ట్ ఇవ్వాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇ- ఔషధి లాగిన్ లో అవసరమైన మందులను కొరత లేకుండా ముందుగానే ఇండెంట్ పెట్టి తెప్పించుకోవాలన్నారు. జిల్లాలో పెన్షన్ పొందుతున్న 243 మంది ట్రాన్స్‌జెండర్స్ కాకుండా మిగిలి ఉన్న వాళ్ళని గుర్తించి జాబితా ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వారి జీవన ప్రమాణాల

పెంపుదలకు కృషిచేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద కొత్త స్కీముల ద్వారా ట్యాపులు మంజూరు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకుల స్థానంలో కొత్త ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

వరదలతో సర్వం కోల్పోయిన బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే

విజయవాడ సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్): విజయవాడలోని స్థానిక 47 వ డివిజన్ చిట్టి నగర్ లో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సాయంత్రం నుండి రాత్రి వరకు పర్యటించారు...

తినడానికి పిండి లేక తాగడానికి నీళ్లు లేక అల్లాడిపోతూ బిక్కు బిక్కుమంటూ బ్రతుకుతున్న ప్రజల్ని చూసి అఖిలమ్మ చలించిపోయారు.

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సంబంధిత అధికారులను వెంటబెట్టుకొని ప్రతి గడప తొక్కుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని రాసుకుంటూ తక్షణమే ప్రజల ఇబ్బందులను సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది...

ప్రజలకు 25 కేజీ ల బియ్యం బస్తాలను , వాటర్ బాటిల్లను భూమా అఖిల ప్రియ ప్రజలకు అందించారు...

విద్యుత్ కరెంటు లేక అవస్థలు పడుతున్నామని ప్రజలు తెలుపగా అఖిల ప్రియ తక్షణమే విద్యుత్ సప్లై అయ్యేలా చూడాలని విద్యుత్ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది...

అపరిశుభ్రంగా (మురికి) ఉన్నచోట్ల ఫైర్ ఇంజన్లు తెప్పించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దగ్గరుండి క్లీన్ చేయించడం జరిగింది...

పారిశుద్ధ కార్మికులచే శానిటైజేషన్ చేయించడం జరిగింది...

ప్రజలెవరు భయపడాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు నాయుడు దగ్గర నుండి వార్డ్ స్థాయి కార్యకర్త వరకు వారి కోసమే పని చేస్తున్నామని భూమా అఖిల ప్రియ గారు అన్నారు...

అయితే మినిస్టర్ నారా లోకేష్ అన్న 47 వ డివిజన్ ఇన్చార్జిగా తనను నియమించారని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీరుస్తానని భూమా అఖిల ప్రియ అన్నారు.

ప్రజలకు ఏ కష్టం వచ్చిన తనను సంప్రదించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

ప్రజల సమస్యలు పూర్తిగా సర్దుబాటు అయ్యే వరకు ఇక్కడే ఉండి పనిచేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. ఇలాంటి కష్ట సమయాల్లో అండగా ఉండి కష్టాలు తీరుస్తున్నందుకు స్థానిక ప్రజలంతా సీఎం చంద్రబాబు నాయుడు ,ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

వామ్మో గోదావరి మూడోవసారి కూడా నట్టింటా ముంచింది

వి ఆర్ పురం సెప్టెంబర్ 10(రిపబ్లిక్ న్యూస్) : మూడోవ సారి గోదావరి వడ్డిగూడెంని వడ్డిగూడెం కాలనీ ముంచింది. అంతకంతకూ వరద పెరుగుతోంది . పెద్దగా రాదు అనుకున్న గ్రామస్తులు ఒక్కరు కూడా ఇంటి సామాన్లు సర్దుకోలేదు.సోమవారం నుంచి దారిలో మోకాళ్ల లోతు ఉన్న వరదనీరు తగ్గుతుందని గ్రామ ప్రజలు అనుకున్నారు. కానీ మంగళవారం కు దారిలో పడవలు తిరిగే వరద వచ్చింది. పంచాయతీ కార్యదర్శి గ్రామంలో మైక్ ద్వారా వరద వచ్చే అవకాశం ఉందని ప్రకటన చేశారు.అప్పటికే ఉన్న ఒక్కదారి వరద నీటిలో మునిగి పొయింది. దానితో సామాన్లు తీసుకెళ్లే అవకాశాలు లేకుండా పోయింది.వరద భారీ గా పెరిగితే తీవ్రంగా నష్టపోతామని నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారు.

సాయంత్రం అధికారులు యం.ఆర్.ఓ. సుబ్బారావు సి.ఐ.పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది గ్రామంలో పర్యటించారు.

గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం వద్ద గోదావరి కూనవరం శబరి పెరగడంతో ఒడ్డుగూడెం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు చెప్పారు.సి.పి.ఐ. కార్యదర్శి కర్నాటి రాంబాబు(ఏసు) మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు తు ఇబ్బందులు గమనించిన విఆర్ పురం ఎమ్మార్వో గ్రామస్తులకు నిత్యవసర వస్తువులు ఇస్తామని హామీ ఇచ్చారని యం.ఆర్.ఓ. సుబ్బారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గ్రామాన్ని సందర్శించిన వారిలో రెవిన్యూ అధికారులు జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి. వి.ఆర్.ఓ. వినోద్ . పోలీసు సిబ్బంది వున్నారు.

నాటు సారా స్థావరం పై దాడి

రాచర్ల సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్): మండలంలోని ఆకవీడు గ్రామ శివారులో సమీపంలోని నాటసార స్థావరం పై మంగళవారం రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు వారి సిబ్బంది దాడులు నిర్వహించారు.దాడుల్లో 400 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశామని ఎస్సై పి.కోటేశ్వరరావు తెలిపారు. అలానే అదే గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి నుంచి 2 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేస్ నమోదు చేసినట్లు ఎస్సై పి.కోటేశ్వరరావు అన్నారు.నాటు సారా తయారు చేసేవారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై కోటేశ్వరరావు హెచ్చరించారు.ఈ దాడుల్లో కానిస్టేబుల్ రామ్మోహన్ రెడ్డి,సురేష్ మరియు హెూం గార్డ్ బత్తిని హరి తదితరులు ఉన్నారు.

వినాయకుని మంటపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు

నంద్యాల సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్): బాలాజీ కాంప్లెక్స్ నందలి వినాయకుని మండపం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ను పిఎవి గ్రూప్ చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ ప్రధానం చేశారు. సందర్భంగా మాట్లాడుతూ యువత ఇటువంటి భక్తి కార్యక్రమాలు విజయవంతంగా చేయడంతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ అందరం ముందు సాగడం అవసరమన్నారు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్తో భేటీ

నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్ళాల్సిన అంశాలపై మార్గనిర్దేశం చేసిన చంద్రబాబు

ప్రస్తుతం సంభవించిన వరదలు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ప్రభావం చూపినట్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన కేశవ్.

పట్టణ ప్రాంతాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉందని, చిన్న మధ్యతరగతి ప్రజానీకం పై తీవ్ర ప్రభావం చూపినట్లు నిర్మలా సీతారామన్ కి వివరించిన కేశవ్.

చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, వృత్తి పరమైన వ్యాపారులు దెబ్బతిన్నాయని చెప్పిన కేశవ్.

సీఎం ఈ రోజు రాష్ట్రంలోని బ్యాంకర్లతో భేటీ అయ్యారని, వరదల ప్రాంతాల్లో రుణాల చెల్లింపులు, వారికి చేయూత ఇచ్చేందుకు సహకారాన్ని ఇవ్వాలని కోరినట్లు చెప్పిన కేశవ్

ఆంధ్రప్రదేశ్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల చెల్లింపులు వాయిదా వేయాలని, వడ్డీలు తగ్గించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని సీఎం తరపున కోరినట్లు పయ్యావులకేశవ తెలిపారు

ఇలాంటి వారిని ఆదుకోవడానికి కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో చంద్రబాబు చెప్పిన విషయాలను నిర్మలా సీతారామన్ కు కేశవ్ వివరించారుచంద్రబాబు చెప్పిన విషయాలు, రాష్ట్ర ప్రభుత్వ నివేదికపై కేంద్ర ఆర్థిక మంత్రి సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర మంత్రి వెల్లడించారు తుది నివేదిక కూడా త్వరగా ఇచ్చేందుకు ప్రయత్నం చేయాలని కేశవ్ కు చెప్పిన నిర్మలా సీతారామన్ ప్రస్తుతం ఒక కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటిస్తోందని, అవసరాన్ని బట్టి మరో బృందం కూడా రాష్ట్రానికి వస్తుందని కేశవ్ కి నిర్మలా సీతారామన్ చెప్పినట్లు సమాచారం.

ఢిల్లీలో రాష్టపతి పాలనకు బీజేపీ కుట్ర..

న్యూఢిల్లీ: ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఢిల్లీలోని 'ఆప్' ప్రభుత్వాన్ని కూలదూసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని, దొడ్డిదారిన రాష్ట్రపతి పాలన విధించడం ద్వారా ప్రభుత్వాన్ని కూల్చాలనుకుంటోందని ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిషి మంగళవారంనాడు తీవ్ర ఆరోపణలు చేశారు. ఢిల్లీ రాజ్యాంగ సంక్షోభాన్ని ఎదుర్కొంటోందంటూ బీజేపీ ఎమ్మెల్యేలు సమర్పించిన మెమొరాండంను రాష్ట్రపతి సచివాలయం హెూం మంత్రిత్వ శాఖ కు పంపిన నేపథ్యంలో అతిషి తాజా ఆరోపణలు చేశారు.

అదే చేస్తే బీజేపీకి జీరో స్కోర్..

ఆప్ ప్రభుత్వాన్ని కుప్పకూలిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు మొత్తం 70 సీట్లు కట్టబెట్టడం ద్వారా ప్రజలే బీజేపీకి గట్టి గుణపాఠం చెబుతారని, బీజేపీకి జీరో స్కోర్‌కే పరిమితమవుతుందని అతిషి తెలిపారు. "ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను ఆపరేషన్ కమలం పేరుతో కూల్చివేసే చరిత్ర బీజేపీది. మహారాష్ట్ర, కర్ణాటక, మణిపూర్ రాష్ట్రాలు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నాయి" అని అతిషి ఉదహరించారు.

వైసీపీ బోట్ల కుట్రను పోలీసులు సీరియస్‌గా విచారించాలి

అమరావతి: కూటమి ప్రభుత్వం మీద బోట్లతో వైసీపీ నేతలు పన్నిన కుట్రను దర్యాప్తు చేస్తున్న పోలీసులు సీరియస్‌గా విచారించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. ప్రకాశం బ్యారేజ్‌ను ఇసుక పడవలు ఢీ కొట్టడం.. వైసీపీ నేతలు జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, నందిగం సురేష్, తలశీల రఘురాంల కుట్రేనని ఆరోపణలు చేశారు. జగన్ గత ఐదేళ్ల పరిపాలన అంతా అరాచకం, అస్తవ్యస్తమని ఆరోపించారు. కుట్రలు కుతంత్రాలతో కూడుకున్న పాలన జగన్‌ది అని వర్ల రామయ్య విమర్శలు చేశారు.

జగన్ పాలన నేరపూరితమే..

జగన్ పాలన అంతా నేరపూరితమేనని విమర్శలు చేశారు. గతంలో అధికారంలోకి రావడానికి కూడా జగన్ ఎన్నో క్రిమినల్ ఆలోచనలు చేశారని వర్ల రామయ్య ఆక్షేపించారు. ప్రకాశం బ్యారేజ్‌ను కుట్రతో ధ్వంసం చేయాలనుకున్నారని.. ఇది దేశ ద్రోహం నేరంతో సమానమని అన్నారు. చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయాలని కుట్ర పన్ని పడవలతో ప్రకాశం బ్యారేజ్‌ను ఢీ కొట్టేలా జగన్ ప్లాన్ చేశారని వర్ల రామయ్య విమర్శించారు. ఆ పడవలు సరిగ్గా బ్యారేజ్‌ను ఢీకొని ఉంటే దివిసీమ ఉప్పెన కంటే ప్రమాదం ఘోరంగా ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఊర్లన్నీ మునిగిపోయి ప్రజల ప్రాణాలు పోయేవని వర్ల రామయ్య ఆరోపించారు.

వరద వచ్చే ముందే కుట్ర పన్నారు..

వరద వచ్చే ముందు రోజే ఉద్దండరాయుని పాలెంలో ఉన్న పడవలను ప్రకాశం బ్యారేజ్ వైపునకు కుట్రపూరితంగా తీసుకు వచ్చారని ఆరోపించారు. అరెస్ట్ చేసిన వారు పాత్రధారులు మాత్రమేనని .. అసలు సుత్రధారులను బయటకు తీసుకు రావాలని ప్రభుత్వాన్నికోరారు. వైసీపీ నేతలు తలశీల రఘురాం, నందిగం సురేశ్, సజ్జల రామకృష్ణారెడ్డి, జగన్ మోహన్ రెడ్డిలు కలిసి... 20 లక్ష ఎకరాల సాగును నాశనం చేసేందుకు కుట్ర చేశారని వర్ల రామయ్య విమర్శించారు. ఇంత విధ్వంసానికి కుట్ర పన్నిన మాజీ ఎంపీ సురేష్ కటకటాల్లో ఉంటే... జగన్ వెళ్లి ఆయనను పరామర్శించాలనుకోవడం సిగ్గుచేటు అని వర్ల రామయ్య విమర్శించారు.

ప్రజలతో చంద్రబాబు.. ప్యాలెస్‌లో జగన్..

కుట్రధారులను శిక్షించాలి..

సురేష్‌ను పరామర్శించడంపై జగన్ మరోసారి పునరాలోచించాలని చెప్పారు. ఇది దేశద్రోహం నేరంతో సమానంగా పరిగణించి.. ఏపీ డీజీపీ దీనిపై దృష్టి పెట్టి అసలు కుట్రధారులను శిక్షించాలని వర్ల రామయ్య కోరారు. గత ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం జగన్ తన బాబాయి (మాజీ మంత్రి వివేకానందారెడ్డిని) గొడ్డలి వేటుకు బలిచేశారని విమర్శించారు. ఆ కేసును అడ్డుకునేందుకు సీబీఐ అధికారులపై కూడా కేసులు పెట్టించిన నైజం జగన్ రెడ్డిది అని వర్ల రామయ్య ఆరోపించారు.

కోడి కత్తి కేసులో దళిత యువకుడిని బలిచేశారని ఐదేళ్లు అతను జైల్లో ఉండటానికి జగన్ రెడ్డే కారణమని వర్ల రామయ్య విమర్శలు చేశారు. తునిలో రైలును దగ్ధం చేశారని.. ఇవి జగన్ రెడ్డి, సజ్జలకు తెలియకుండా జరిగిందా?.. వారే కారణమోననే విషయంపై ప్రభుత్వం విచారణ జరిపించాలని అన్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తన అధికారం నిలబెట్టుకోవడానికి గులకరాయి డ్రామాకు జగన్ తెరలేపారని వర్ల రామయ్య ఆరోపించారు.

ఏదైనా చేసి అధికారం పొందాలని జగన్ కుట్రలు చేశారని వర్ల రామయ్య విమర్శించారు. ఎప్పుడు లేని విధంగా రికార్డులను తగలబెట్టి.. తప్పుల నుంచి తప్పించుకోవాలని కుట్ర చేశారని విమర్శించారు. రాజకీయం కోసం పింఛన్‌లు ఇవ్వకుండా ఎండల్లో తిప్పి 33 మంది అవ్వాతాతల చావుకు జగన్ కారణం అయ్యారని విమర్శించారు. క్రిమినల్ ఆలోచనలతోనే నేడు ప్రకాశం బ్యారేజ్‌కు ఎసరు పెట్టాలని చూశారని ఆరోపించారు. ప్రకాశం బ్యారేజ్‌ను ఢీకొట్టిన పడవలకు వైసీపీ రంగులు స్పష్టంగా కనిపిస్తున్నాయని వర్ల రామయ్య ఆరోపణలు చేశారు.

టీడీపీ కార్యాలయంపై దాడి..

టీడీపీ కార్యాలయంపై దాడిచేయించడానికి వెనుకాడని వ్యక్తి బ్యారేజ్‌పై కుట్ర చేయలేదంటే ఎవరు నమ్ముతారు? అని ప్రశ్నించారు. నేడు వరద బాధితులకు సీఎం చంద్రబాబు ఆపన్నహస్తం ఇచ్చి ఆదుకున్నారని తెలిపారు. జగన్ అధికారంలో ఉంటే అల్లాడే వాళ్లమని బాధితులే అంటున్నారని వర్ల రామయ్య వెల్లడించారు.

ముద్రగడ పద్మనాభంను కులం మార్చుకునేలా చేశారు..

ముద్రగడ పద్మనాభంను తన కులం మార్చుకునేలా చేసిన ఘనత కూడా జగన్ రెడ్డిదేనని విమర్శించారు. ప్రకాశం బ్యారేజ్‌కు ఎసరు పెట్టిన వ్యక్తి ఏదైనా చేయొచ్చని.. జాగ్రత్తగా ఉండాలని వర్ల రామయ్య అన్నారు. అధికారులు, ప్రజలు వారి కుట్రపూరితమైన ఆలోచనలపై అప్రమత్తంగా ఉండాలని వర్ల రామయ్య సూచించారు. పోలీసుల రిమాండ్ రిపోర్టులో కూడా ఇది కుట్ర అని.. ఈ పడవల ఢీ కొన్న విషయం వెనుక ఎవరు ఉన్నా శిక్షిస్తామని పోలీసులు తెలిపారని వర్లరామయ్య గుర్తుచేశారు.

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డిని సన్మానించిన జిల్లా యంత్రాంగం, మంత్రులు.

నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 10 , రిపబ్లిక్ న్యూస్. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా లో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి , నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి గార్లు శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమాజం సన్మార్గంలో నడవాలంటే ఉపాధ్యాయులు తప్పనిసరి అని అటువంటి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని గుర్తు చేశారు .అదేవిధంగా ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలపై ఉపాధ్యాయులు విద్యార్థులను మేల్కొల్పేలా బోధించాలని ,వారికి నైతిక విలువలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ బృందం ఉత్తమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

47 వ వార్డులో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ

అంతర్ల డ్రైనేజీల సమస్యను సానుకూలంగా స్పందించిన గిరిజన మంత్రి

అల్లూరి సెప్టెంబర్ 10 (రిపబ్లిక్ న్యూస్): సీతారామరాజు జిల్లా చింతపల్లి. మండలం అంతర్ల గ్రామ మధ్యంలో ఎన్ హెచ్ ఫైవ్ హైవే16ఈ రోడ్డు నిర్మాణం చేసినప్పటి నుండి ఆ గ్రామానికి ఎదురుగా ఉన్న కొండ నుంచి నీరు సరాసరి గ్రామాన్ని ముంచి వేస్తుంది అలాగే ఇళ్లలోకి ప

కూడా నీరు పోతునాయి. దీనికి ముఖ్య కారణం ఎన్ హెచ్ ఫైవ్ రోడ్డు నిర్మాణం అయితే జరిగింది గాని డ్రైనేజీలు కట్టకపోవటమే ముఖ్య కారణం దీనికిగాను గ్రామస్తులు అందరూ ఎన్నోమార్లు ఎన్ హెచ్ ఫైవ్ అధికారులకు కలిసినప్పటికీ చేస్తామంటూ గడుపుతున్నారు ఈ విషయంలో గతంలో పాడేరు పిఓ కు వినతులు అందించగా తక్షణమే డ్రైనేజీలు కార్యక్రమం చేపట్టమని ఎన్ హెచ్ ఫైవ్ అధికారులకు చెప్పినప్పటికీ వారికి పట్టింపు లేదు అలాగే మా గ్రామానికి ఒక బస్ షెల్టర్ ఉండేదని దానిని రోడ్డు డివైడింగ్ లో తీసివేశారు మరలా బస్సు సెంటర్ నిర్మిస్తామని హైవే అధికారులు అన్నప్పటికీ దాని కొరకు పట్టించుకొనుటలేదు అని ఈ విషయం కొరకు శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి ఈ విషయంపై వినతులు ఇవ్వడం జరిగినది. మంత్రి సానుకూలంగా స్పందించారు అధికారులతో మాట్లాడి డ్రైనేజీలు కట్టేటట్లు చేస్తాను సంబంధిత అధికారులతో మాట్లాడతామని గ్రామస్తులు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్. పి ఓ. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఇంకా తెలుగుదేశం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

సేవా రత్న జాతీయ అవార్డును డాక్టర్ బత్తుల సంజీవరాయుడుకు బహూకరణ

అత్యంత ప్రతిష్టాత్మకమైన సేవారత్న జాతీయ పురస్కారాన్ని ఆల్ ఇండియా ఎన్జీవోస్ నెట్వర్క్ అసోసియేషన్ వారు తిరుపతిలో డాక్టర్ బత్తుల సంజీవరాయుడు కు బహూకరించారు . ఈయన గత 42 సంవత్సరముల నుండి గ్రామీణ అభివృద్ధి , సాంఘిక సంక్షేమం, శిశు సంక్షేమం , మహిళా అభివృద్ధి , పర్యావరణ పరిరక్షణ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం, విద్యా , వైద్య జంతు సంక్షేమం, నీటి సంరక్షణ మొదలగు రంగాలలో అంకిత భావంతో విశేషమైన కృషి చేసినందుకు సేవారత్న జాతీయ అవార్డును ప్రధానం చేశారు . ఈయన జాతీయ బీసీల కార్యదర్శిగా, భారత ప్రభుత్వంలో ట్రాయ్ కాగ్ మెంబర్గా , టెలికం గ్రాంట్ సౌత్ ఇండియా కమిటీ మెంబర్గా, బిఎస్ఎన్ఎల్ ఏపీ స్టేట్ అడ్వైజర్ మెంబర్గా , జియో ఏపీ స్టేట్ అడ్వైజరీ నెంబర్ గా , వోడాఫోన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడ్వైజరి మెంబర్గా, టాటా సెల్ కంపెనీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అడ్వైజర్ మెంబర్గా ప్రస్తుతం కొనసాగుతూ, బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు . 1991లో జిల్లా కలెక్టర్ అవార్డును , 1992లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి అవార్డు ,1997లో నిఖిల్ కువైతార జాతీయ అవార్డు, 2000 సంవత్సరంలో రాష్ట్రపతి అవార్డు , 2004 సంవత్సరంలో ప్యాప్సీ జాతీయ అవార్డు , 2017 వ సంవత్సరంలో ఇంటర్నేషనల్ పీస్ అవార్డు , 2022 సంవత్సరంలో గాంధీ పీస్ అవార్డు లతోపాటు ఇంకా ఎన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులు స్వీకరించారు. రాష్ట్రంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజా సంఘాలు , మహిళా సంఘాలు , యువజన సంఘాలు , రాజకీయ నాయకులు , పార్టీలు , ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.